క్లుప్తంగా

మహిళలకు చీరల పంపిణీ



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో కోలాటం ఆడే 22 మంది మహిళలకు గ్రామానికి చెందిన ఏసీటీఓ కొంకలి శంకర్ చీరలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దుర్గా నవరాత్రులను పురస్కరించుకొని కోలాటం ఆడే మహిళలకు డ్రెస్ కోడ్ ఉండేలా చీరలు పంపిణీ చేశామన్నారు. సంప్రదాయబద్ధంగా పండుగలు నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, మహిళలు భాగ్యమ్మ, లక్ష్మి, అనిత, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు..



వనపర్తి రూరల్: ఏఐపీసీ కోర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కారుపాక వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.

పాలకమండలి సభ్యుడికి సన్మానం



కొత్తకోట రూరల్: కురుమూర్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా ఎన్నికైన కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన బాదం వెంకటేశ్వర్లను ఆత్మకూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులను గుర్తించడం సంతోషకరమని ఆ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాసులు, ఓరుగంటి ప్రవీణ్‌కుమార్, కట్టా చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, బాలీశ్వర్, నరేష్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మకూర్: పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘంలో ఆత్మకూర్‌కు చెందిన వగ్గు విజయప్రకాష్, కొండ సత్యనారాయణ, శ్రీరాములు, సద్దల శ్రీనివాసులును రాష్ట్రశాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా నియమిస్తూ.. పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అందజేసినట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్, విజయ్ తెలిపారు. ఆత్మకూర్ నుంచి ఒకేసారి రాష్ట్ర శాఖలో నలుగురికి చోటు కల్పించడం హర్షణీయమన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు రాజు, వెంకటన్న, శ్రీనివాసులు, హన్మంతు, సత్యం, హన్మంత్‌రావు, దోమ శ్రీను, శ్రీరామ్, శిల్ప, విజయలక్ష్మి, సుధారాణి, సంతోష తదితరులు అభినందించారు.

వర్షపు నీటితో ఇబ్బందులు



మదనాపురం: మండలంలోని నరసింగాపురం తండా నుంచి పెద్ద తండాకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రానికి వచ్చి స్వగ్రామానికి వెళ్లేవారు రైల్వే ట్రాక్ వంతెన కింద నుంచి వెళ్లాల్సి వస్తుంది. వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలుస్తుండడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి వేళల్లో నీటిలో విషసర్పాలు, తేలు సంచరిస్తున్నాయని తండావాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రైల్వే వంతెన కింద నీరు నిల్వ ఉండకుండా చూడాలని తండావాసులు కోరుతున్నారు.



ఉప్పరిపల్లిలో..



పెబ్బేరు కన్యాకాపరమేశ్వరి ఆలయంలో..



వనపర్తి మండలం సవాయిగుడెంలో..



పాన్‌గల్‌లో..

దుర్గాదేవిగా అమ్మవారి దర్శనం

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ మండపాలు, ఆలయాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారిని గురువారం దుర్గాదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో పాటు వెంకటాంపల్లి గ్రామాల్లోని పర్యటించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అమరచింత పట్టణంలోని శివాజీనగర్‌లో కొలువుదీరిన అమ్మవారిని రూ.2,57,516లతో అలంకరించి లక్ష్మీదేవిగా కొలిచారు. కాళీకాలయంలో నిర్వహించిన హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ దంపతులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లోని వాసవీమాత ఆలయంలో సహస్రకుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



అమరచింత శివాజీనగర్‌లో..



ఖిల్లాఘనపురంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



కొత్తకోట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



శ్రీదత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో..



ఆత్మకూర్‌లో..

వాల్మీకుల అభ్యున్నతికి కృషి



కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న సభ్యులు

ఖిల్లాఘనపురం: ఖిల్లాఘనపురం గ్రామ వాల్మీకి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయ నాగరాజు, ఉపాధ్యక్షులుగా బోయ అంజనేయులు, ప్లానింగ్ కమిటీ చైర్మన్ బోయ అనిల్‌కుమార్, కోశాధికారిగా బోయ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బోయ వెంకటయ్య, కార్యదర్శి కావలి బుచ్చన్న, యూత్ ప్రెసిడెంట్‌గా బోయ కురుమూర్తి, ఉపాధ్యక్షులుగా బోయ రంజిత్‌కుమార్ ను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, ప్లానింగ్ కమిటీ చైర్మన్ అనిల్ కుమార్ చెప్పారు. నూతనంగా ఎంపికైన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను సభ్యులు శాలువాలతో సన్మానించారు.

సునామీ సుధాకర్ సందడి



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి బుల్లితెర నటుడు సునామీ సుధాకర్ సందడి చేశారు. స్థానిక డిపో పరిధిలో ఓ షాపు ప్రారంభోత్సవానికి వచ్చిన సుధాకర్‌ను చూసేందుకు యువత రావడంతో పాటు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ యుగంధర్‌గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మం, యాపర్ల రామిరెడ్డి తదితులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



విరాళాలు అందజేస్తున్న పార్టీ అభిమానులు

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రేమద్దులలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మహాసభలకు ప్రతి కుటుంబం నుంచి తోచిన విధంగా విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, భగత్, ఎండీ ఖాజా, మల్లేష్, బుడ్డయ్య, లక్ష్మయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు సుద్దాల హన్మంతు

వనపర్తిటౌన్: సాయిధ పోరాట వీరుడు సుద్దాల హనుమంతు అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజారాంప్రకాశ్ అన్నారు. సుద్దాల హనుమంతు 42వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలంతో జనజీవనాన్ని ప్రభావితం చేస్తూ, మరో పక్క సాయుధ మార్గంలో ఉద్యమానికి ఊపిరి పోశారని కొనియాడారు. కార్యక్రమంలో కవిపండితుడు గిరిరాజాచారి, గంధం నాగరాజు, మండ్ల దేవన్న, బాలేమి యా, యోసేపు, గద్వాల కృష్ణ, కురుమూర్తి, వెంకటస్వామి, నరసింహ, యాదగిరిచారి, రమేష్‌చారి, రఘునాథ్‌రెడ్డి, విజయ్‌కుమార్‌పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కొత్తకోట: దసరా పండుగ సందర్భంగా ఆరోగ్య క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఐదురోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 9జట్లు పాల్గొనగా గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థులు సిరిచందన, అక్షయ, శ్రీనిధిని క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన లక్ష్మిని పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ శేఖర్‌గౌడ్, అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, గుంత శివ, నవీన్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, విజయ్, ఆంజనేయులు, కృష్ణ ఉన్నారు.



విజేతలతో కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి

బొమ్మల కొలువు



మదనాపురం: మండలంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాలను అలంకరించి అన్నదాన కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నర్సింగాపురంలో బక్షి హనుమాన్‌రావు ఇంటిలో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

విద్యావ్యాప్తికి కృషి



వీపనగండ్ల: బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన తోలు రామును నియమించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో రామును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బీఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకముంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యావ్యాప్తి కోసం తనవంతు కృషి చేస్తానని రాము తెలిపారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



పామిరెడ్డిపల్లిలో పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ యుగంధర్‌రెడ్డి

కొత్తకోట రూరల్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పెద్దమందడి ఎస్ఐ యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామిరెడ్డిపల్లిలో గురువారం నిర్వహించిన పీపీఎల్ 5 కు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలని కోరారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు ఎమ్మెల్యే మేఘారెడ్డి, ద్వితీయ బహుమతి రూ.7,500 ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తనయుడు ఆదిత్యారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, యాదగిరిగౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, రఘుగౌడ్ పాల్గొన్నారు.

పాన్‌గల్: క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కాంగ్రెస్ మండల నాయకుడు రాముయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాన్‌గల్ ప్రీమియం లిగ్(పీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు తాళ్ల సింగోటం వారి కుమార్తె శిరీష జ్ఞాపకార్థం మొదటి బహుమతి రూ.8 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్ల సింగోటం, హన్మంతు, నిరంజన్‌యాదవ్, నిర్వాహకులు పాల్గొన్నారు.



బునాదిపురంలో..

వనపర్తి రూరల్: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కలిగిస్తాయని బీఆర్ఎస్ పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములుయాదవ్ అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలోని బునాదిపురంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వనం మల్లేష్ యాదవ్, విజయ్‌గౌడ్, ఆంజనేయులు, సురేష్, శ్యాంసుందర్, బుచ్చిబాబు, మహేష్, సాయిసాగర్, షాలిమియా, క్రీడాకారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి టౌన్: ప్రజల అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లోక్‌అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాలనాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురంలో గురువారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పేద, మహిళ, వృద్ధులకు ఉచితంగా న్యాయసేవాధికార సంస్థ సేవలందిస్తోందని, అవసరమైన వాళ్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు డేగల కృష్ణయ్య, ఆంజనేయులు, రఘు, సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత మాట్లాడుతూ మహిళలు, చట్టాలు, పోక్సో, గృహహింస తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.

శివుని ముద్దులగుమ్మ.. బతుకమ్మ



కొత్తకోటలోని 6వ వార్డులో సద్దుల బతుకమ్మతో మహిళలు



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మతో ఉద్యోగులు



ఆత్మకూర్‌లో..

ఆత్మకూర్: ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే పండుగ బతుకమ్మ అని మహిళలు అన్నారు. గురువారం రాత్రి సద్దుల బతుకమ్మలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్డెమ్మలు వేసి ఆడి, పాడారు. స్థానిక వాసవీమాత, నీలకంఠేశ్వరుడు, బాలబ్రహ్మేశ్వర ఆలయాల్లో, కేశవనగర్, భార్గవీనగర్, శివాజీనగర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలను సంబురంగా నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పూజలు చేశారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రకరకాల పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఆడిపాడుతూ సందడి చేశారు. ఎంపీడీఓ గోవింద్‌రావు, ఎంపీఓ రఘురాములు, కార్యాలయం మహిళా ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి బతుకమ్మ ఆడారు.

కొత్తకోట రూరల్: ఆడబిడ్డలకు ప్రీతిపాత్రమైన సంబురం బతుకమ్మ పండుగ. పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో గురువారం రాత్రి తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చిన మహిళలు పూజలు చేశారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా సంబరాన్ని అంబారన్నంటేలా ఆనందంగా ఆడిపాడారు.